కథ



# ప్రాణ స్నేహం

జె. శ్యామల

సంజె వేళ. రోడ్డంతా ఆఫీసులనుంచి తిరిగివచ్చే ఉద్యోగులతో, చేతిలో బ్యాగో, బ్రీఫో పట్టుకుని..నీరసంగా కాళ్ళీడుస్తూ కొందరు, కూరలు, పళ్ళు, ఇతర తినుబండారాలతో ఆతృతగా, వడిగా నడిచే మరికొందరు. నేను బాల్కనీలోనే కూర్చున్నా, విశాల ప్రపంచమంతా నాముందే పరిచినట్టుగా ఉంటుంది.

"హాయ్ జీతూ! ఎక్కడ్నుంచి, నిన్న రాలేదేంరా యూ మిస్డ్ ఎ లాట్..షటప్. ఐవిల్ కిల్‌యు..."నా మనవడు వినీత్‌కి ఫ్రెండ్‌మీద ప్రేమ సెల్‌లో పొంగి పొర్లుతోంది.

"అభీ, ఆ రహీ హూ, బీ దేర్ ఓన్లీ" ముచ్చటగా మూడు భాషల్లో ముచ్చటించి, హడావుడిగా బైక్ స్టార్ట్‌చేశాడు.

అంతలో నా మనవరాలు హరిత వచ్చింది.

"తాతయ్యా! నాకేమన్నా కాల్స్ వచ్చాయా?" అడిగింది.

"ఆఁ ప్రణతి అట, చేసింది" నేను అంటుండగానే

"ఆ, ప్రణూ చెన్నైనుంచి, ఆఫ్టర్ ఎ లాంగ్ టైమ్" హడావుడిగా వెళ్ళి రింగ్ చేసింది. ప్రణూ లైన్లోకి వచ్చినట్లుంది. "నీకసలు నేను గుర్తున్నానా.. ఒక్కటియ్యాలసలు.. ప్రేమ సాధింపులు, తీయని తిట్లు..ప్రవాహంలా సాగుతున్నాయి.

నా చూపు మళ్ళీ రోడ్డుమీదకు మళ్ళింది. ఎవరో ఇద్దరు నడి వయస్కులు నడుస్తూ మాట్లాడుకుంటున్నారు. నా మనసు ఫ్రేములో వెంటనే నేను, పార్థసారధి నిలిచాం. పార్థూ నా స్నేహితుడు. ఇద్దరం విద్యాశాఖలో పనిచేసేవాళ్ళం. సాయంత్రం కాగానే ఇలాగే కబుర్లు చెప్పుకుంటూ ఇంటిముఖం పట్టేవాళ్ళం. కలిసి కాఫీ తాగేవాళ్ళం, కష్టాల్ని, బాధల్ని పరస్పరం చెప్పుకునేవాళ్ళం. షాపింగ్‌కు వెళ్ళినా ఇద్దరం ఒకేలాంటి వస్తువులు కొనేవాళ్ళం. వాడితో మనసు విప్పి మాట్లాడుకుంటే కొండంత బరువు తగ్గినట్లుగా, గొప్ప ఊరటగా ఉండేది.

నా భార్య మతిస్థిమితం లేనిది. అరవటం, కొట్టడం వంటి విపరీత చేష్టలేం చేసేది కాదు కానీ ఎప్పుడూ ఏదో ఆలోచనలోనే... ఏ పని చేయటానికి ఆసక్తి లేదు.. అసలు తన మీద తనకే ఆసక్తి లేదు.. చూపులు శూన్యంలోనే. ఏ చలనమూ ఉండదు.ఇద్దరు పిల్లలు. వాళ్ళ పెంపకమంతా నా బాధ్యతే. సహచరి నుంచి ఎలాటి సంతోషమూ, ఉత్తేజమూ ఆశించలేని దురదృష్టవంతుణ్ణి. గాయపడ్డ జీవితానికి చందనంలా దొరికింది పార్థూ స్నేహం.

కాలచక్రంలో సంవత్సరాలు దొర్లాయి. బదిలీ పేరిట ఇద్దరం దూరమయ్యాం. అయినా లేఖల ద్వారా మా స్నేహం చిరంజీవిగానే ఉంది. మా వాడికి పెళ్ళి చేశాను. అమ్మాయికి పెళ్ళి కావాలి. మనదేశంలో అబ్బాయికయితే పెళ్ళి సమస్య కాదు. అతనికి అడ్డంకి కానివన్నీ ఆడపిల్లకి అడ్డంకి అవుతాయి. దానికి తోడు దేవుడు కూడా నా విషయంలో వెటకారం చేశాడు. అబ్బాయిని అందంగా పుట్టించి, అమ్మాయికి మాత్రం కోయిలరంగునిచ్చాడు. ఏ సంబంధం చూసినా వెనక్కేవెళ్ళిపోతోంది, "మరీ అంత నలుపు, తల్లేమో మతిలేనిది. ఇలాటి లక్షణాలు ఎప్పటికైనా ప్రమాదమే. అంత్య నిష్టూరం కన్నా ఆది నిష్టూరమే మంచిదంటూ...ఏవేవో మాటలు. నాకు మొదట్లో ఇవన్నీ విని చాలా కోపం వచ్చింది. నలుపయితేనేం, మా అమలకున్నంత మంచి మనసు ఎవరికుంటుంది? ఆప్యాయతకు మరోపేరు. ఇక తల్లికి మతిస్థిమితం లేకపోవటానికి ఎవరు బాధ్యులు? అమల పెళ్ళి ఎలా? హైదరాబాద్ వెళ్ళినప్పుడల్లా పార్థూని కలిసి మనసు పుస్తకాన్ని తెరిచేవాణ్ణి. పార్థూ "బాధపడకు ప్రకాశం, మీ అమ్మాయి పెళ్ళి త్వరలోనే తప్పకుండా చేస్తావు.ఆ సమయం వస్తుంది"అంటూ ఓదార్చేవాడు. ఆ మాటలే నాకు టానిక్ లాగా పనిచేసేవి.పార్థూ పలుకులు నిజమయ్యాయి. మా అమల నిజంగా అదృష్టవంతురాలు. మానవత్వమున్న మానస్ అల్లుడిగా లభించాడు.

పార్థూ ఆలోచనల్లో మునిగిన నాకు చీకటి చిక్కబడిన సంగతి కూడా తెలీలేదు. "ఏంటి నాన్నా! చీకట్లో కూర్చున్నావ్?" మావాడు ఆనంద్ అడిగాడు.

"ఏదో ఆలోచిస్తూ కూర్చుంటే సమయం తెలీలేదు" అంటూ అక్కణ్నుంచి లేచాను.

** ** **

"ప్రకాశం! పిల్ల పెళ్ళి చేసేశావు. ఇంకేమిటి, నీ బెంగ పోయినట్లేగా. హాయిగా మనవలతో కాలక్షేపం చేస్తున్నావా. చదరంగం ఆడుతూ, వాళ్ళకు ఎత్తులన్నీ నేర్పుతున్నావా" పార్థూ అడుగుతున్నాడు.

"అమల గురించి నాకింక చింతలేదు. ఇంక చదరంగమంటావా? వాళ్ళకంత ఆసక్తి లేదు. వాళ్ళ స్నేహితులు, వాళ్ళలోకం వేరు. పోనీలే. నువ్వెలా ఉన్నావ్? అన్నట్లు ఫణీంద్ర గుర్తున్నాడా. వాడు హైదరాబాద్‌లోనే సెటిలయ్యాడట. విద్యానగర్‌లో ఉంటున్నాడని తెలిసింది. వెళ్ళి కలుద్దామా" అంటున్నాను నేను.


ఫోన్ రింగవటంతో మెలకువ వచ్చింది. ఇదంతా కల. పార్థూతో మాట్లాడుతున్న కల కాస్తా చెదిరిపోయింది. ఈమధ్య ఉత్తరాలు కూడా లేవు. మతిస్థిమితం ఉన్నా, లేకున్నా నా అనే మనిషి ఉందన్న భావన కూడా మిగలకుండా ఇటీవలే నా సహ

చరి కాస్తా తనువు చాలించింది. దాంతో మనసంతా మరింత బరువయింది. పోనీ ఫోన్ చేద్దామా అంటే కోడలు కస్సుమంటుంది.. "నేను బాగున్నా, నువ్వు బాగున్నావా మాటలకు ఎస్టీడీ ఎందుకు? మునిగి పోయే విషయాలు ఏమున్నయ్ గనుక" అంటుంది. వాళ్ళయితే ఏవిషయమైనా. ఎంతసేపైనా మాట్లాడుకోవచ్చు. వాటికి వ ఖ్యం, అముఖ్యం ఏమీ లేదు. కానీ నాకు మాత్రమే నిషేధాజ్ఞలు. అలాగని గొడవపడటం నాకిష్టంలేదు. అలాచేస్తే పర్యవసానం నాకు తెలుసు. ఆనంద్‌కు అసౌకర్యం, విచారం కలుగుతాయి. నేనే సర్దుకుంటే సరి. జీవనసంధ్యలో ఉన్నవాణ్ణి, రాద్ధాంతాలు నాకెందుకు?

ప్చ్! ఏమిటో ఇవాళ ఉదయమే విచారంగా మొదలైంది. అనుకుంటాంగానీ పార్థూకు మాత్రం చిక్కుల్లేవూ. కొడుకులు ఊళ్ళోనే విడిగా ఉంటున్నారట. పైకి త్వరగా తొణకడు కానీ పార్థూకు ఉండే బాధలు పార్థూకు ఉన్నాయ్.

"బ్రష్ చేసుకుంటే కాఫీ ఇస్తా. మనిషి మనిషికి ముప్ఫయ్‌సార్లు వేడిచేయలేను" కోడలు కఠినంగా పలికింది.

"ఆఁ వస్తున్నానమ్మా" అంటూ వెంటనే లేచి బ్రష్ అందుకున్నా. ఏమిటో నా జీవితం. ఎప్పుడో చిన్నప్పుడు అమ్మ అన్నీ అమర్చేది. పెళ్ళయ్యాక సత్య కొంతకాలం కొంచెం బాగానే ఉండేది. తర్వాతతర్వాత మరీ స్తబ్దుగా తయారయింది. తానే కాఫీ పెట్టుకోవడం, అన్నం వడటం.. ఆపైన చిట్టి తల్లి అమల "నాన్నా! కాఫీ" అంటూ అందించేది. అది అత్తింటికెళ్ళిపోయింది. ఇక నాకు ఆప్యాయంగా ఎవరు అందిస్తారు? మనసు జ్వలిస్తుండగా టేబుల్ మీది కప్పు అందుకున్నాను. కాఫీ నోటికి చల్లగా తగిలింది.



** ** **

ఆరోజు అమల ఫోన్‌చేసింది. అంతా మాట్లాడారు. "నాన్నా! నీతో మాట్లాడుతుందిట. రా" పిలిచాడు ఆనంద్.

వెంటనే వెళ్ళి, ఉద్వేగంగా రిసీవర్ అందు కుని "అమల తల్లీ బాగున్నావా" అడిగాను.

"బాగున్నాను నాన్నా! అజయ్‌కి అక్షరాభ్యాసం చేయాలనుకుంటున్నాం. నువ్వురా. నువ్వే మా వాడికి అక్షరాలు దిద్దించాలి. అన్నయ్యకు చెప్పాను" అంది అమల.

"సరే" అన్నాను.

"ఏం నాన్నా వెళతావా" అడిగాడు ఆనంద్.

"ఎందుకెళ్ళరూ. ఆయనకూ బోర్ కొట్టదూ. ఏదో ఒక మార్పు ఉంటుంది. పైగా మనవడి చేత అక్షరాలు దిద్దించాలికదా" అంది కోడలు.

ఇక నేను ప్రత్యేకించి చెప్పేదేముంది. అమలను చూడటమే కాదు, హైదరాబాద్ వెళితే పార్థూని కూడా కలుసుకోవచ్చు. ఆలోచనలతో ఆరాత్రి నిద్ర సరిగా పట్టలేదు.

ఫోన్ రింగవటంతో మెలకువ వచ్చింది. ఇదంతా కల. పార్థూతో మాట్లాడుతున్న కల కాస్తా చెదిరిపోయింది. ఈమధ్య ఉత్తరాలు కూడా లేవు. మతిస్థిమితం ఉన్నా, లేకున్నా నా అనే మనిషి ఉందన్న భావన కూడా మిగలకుండా ఇటీవలే నా సహచరి కాస్తా తనువు చాలించింది. దాంతో మనసంతా మరింత బరువయింది. పోనీ ఫోన్ చేద్దామా అంటే కోడలు కస్సుమంటుంది..

** ** **

నన్ను రైలెక్కించాడు ఆనంద్. రైలు పట్టాలమీద పరుగులు తీస్తుంటే నా మనసు ఆలోచనల పట్టాలమీద పరుగులు తీస్తోంది. హఠాత్తుగా వెళ్ళి పార్థూకి సడెన్ సర్‌ప్రైజ్ ఇవ్వాలి. వాడసలే ఆస్మా పేషెంట్. ఎలా ఉన్నాడో ఏమిటో. నా ఆలోచనలు ఒక క్రమం లేకుండా సాగుతున్నాయి. ముఖ్యంగా ఆరోజుల్లో.. ఇంటి పరిస్థితి ఎంతో దుఃఖం కలిగించేది. చిన్నపిల్లలు, ప్రతి చిన్నపనీ చేసుకోవలసి రావటం, ఏ ఆనందమూ లేని సంసారసాగరం. ఓసారి ఆనంద్‌కి టైఫాయిడ్ వచ్చింది. అన్ని పనులు చేసుకుంటూ, వాడిని చూసుకోవడం కష్టమయింది. విషయం తెలిసిఅమ్మా,నాన్న వచ్చారు. తన పరిస్థితి కన్నతల్లిదండ్రులుగా వారికి వేదన కలిగించింది. రెండో పెళ్లి చేసుకోమని పోరు మొదలుపెట్టారు. 'ఏదైనా హోమ్‌లో చేర్చు. లక్షణమైన మరో సంబంధం చూస్తాం. అంతేగానీ నీ జీవితం ఎందుకు నాశనం చేసుకుంటావ్? పిల్లల ఆలనా, పాలనా నీ వల్ల అవుతుందా? ' అంటూ గొడవ చేశారు.

అమ్మ,నాన్నల మాటలు తనకు నచ్చలేదు. ఎంత కష్టంగా ఉన్నా సత్య స్థానాన్ని మరొకరికి ఇవ్వడం నా మనసు అంగీకరించలేదు. మనసంతా చికాకు. తనకెందుకీ క్లిష్ట పరిస్థితి. ఎప్పటిలానే పార్థూ ముందు ఘోషించాడు. పార్థూ ప్రశాంతంగా విని, "ప్రకాశం! నీ మనసెంతో మంచిది. అమ్మా,నాన్న నీపై ప్రేమతో అలా అంటున్నారు. ఒకవేళ నీకే గాని ఏదైనా సమస్య వచ్చి, ఆమె ఆరోగ్యంగా ఉండి ఉంటే ఈ సలహా ఇవ్వగలిగేవారా? అన్నీ బాగున్నప్పుడు అందరూ గొప్పవాళ్లే. ఇలాటి కష్టాలు వచ్చినప్పుడే మనుషుల నిగ్గు తేలేది. బాధలను కూడా చిరునవ్వుతో అధిగమించగలవాళ్లే అసలైన ధీరులు. నా మిత్రుడు ధీరుడనే అనుకుంటున్నాను" అన్నాడు. ఆ మాటలు తనకెంతో బలాన్నిచ్చాయి. ఏ తాత్కాలికపు గాలివాటానికి కొట్టుకొని పోకుండా నిలువరించి, తన నిర్ణయాన్ని ఉక్కు అంత దృఢపరిచాయి. హితం పలికేవాడే స్నేహితుడన్నది పార్థూ రుజువు చేశాడు. అమ్మా, నాన్నకు మరోసారి ఆ ప్రస్తావన తేవద్దని గట్టిగా చెప్పేశాను. రైలు కూతతో ఆలోచనకు అంతరాయం కలిగింది. ఏదో స్టేషన్ వస్తున్నట్లుంది. తన ఎదుటి సీట్లో ఓ జంట. వాళ్ళకో బాబు. అజయ్ అంతవాడే. వాడితో మాట, ఆటతో ఇద్దరూ పూర్తిగా మునిగిపోయారు. హైదరాబాద్ రానే వచ్చింది.

దిగెందుకు అంతా హడావుడి పడేవాళ్ళే. నాకేముంది, ఈ చిన్న బ్యాగ్ తప్ప సరంజామా ఏంలేదు. నిదానంగా దిగొచ్చు.

"మామయ్యగారూ" మానస్ పిలుపుకు అటు చూశా.

"హమ్మయ్య! మానస్ వచ్చాడుగా. ఇక దిగుల్లేదు" అనుకుంటూ ముందుకు నడిచాను.

నా చేతిలో బ్యాగ్ అందుకుంటూ " పదండి, పదండి, మీకోసం అమ్మ, అజ్జూ పలవరిస్తున్నారు" నవ్వుతూ అన్నాడు మానస్.

నేనూ నవ్వేశా.

మరో అరగంటలో ఇల్లు చేరాం. "తాతా! తాతా!" అంటూ అజ్జూ పరుగెత్తుకొచ్చాడు.

"ఏంనాన్నా! ఎలా ఉన్నారు? అన్నయ్య వాళ్ళంతా బాగున్నారా? వాళ్ళను కూడా రమ్మంటే సెలవు లేదన్నాడు అన్నయ్య" నిష్ఠూరంగా అంది అమల.

"అందరి బదులు నే వచ్చాగా అమలా" నవ్వాను.

ఆ తర్వాత కాఫీ, టిఫిన్లు షరా మామూలే.

ఆ మర్నాడు అజ్జూ అక్షరాభ్యాసం నా చేతుల మీదుగా జరిగింది. ఏదో వేడుకేగాని, పసివాడు అప్పుడే ఏం రాస్తాడు. చిట్టివేళ్ళు కందిపోవూ" చూస్తుండగానే రెండురోజులు గడిచాయి.

నా మనసులో పార్థూని చూడాలని ఆతృత. పార్థూని కలిసి, వీలైతే ఇద్దరం కన్యాకుమారి ట్రిప్ వేసుకోవాలి. ఎప్పుడో ఓసారి అనుకున్నాం. కన్యాకుమారిలో సూర్యోదయ, సూర్యాస్తమయ అందాలు కలిసి వీక్షించాలని. కానీ ఇంతవరకూ కుదరలేదు. పార్థూకి గుర్తుందో, లేదో. అన్నట్లు పార్థూకి ఏమన్నా చిన్ని బహుమతి పట్టుకెళితే బాగుంటుంది కదూ.

అవాక్కయిన నాకు అదే సమయంలో గోడమీద పార్థూ ఫోటో దండతో కనిపించింది. అంటే..అంటే..నాకు కాళ్లు వణకసాగాయి. నేను సర్‌ప్రైజ్ ఇద్దామనకుంటే, పార్థూ ఇలాటి సర్‌ప్రైజ్ ఇవ్వటం.. గోడను ఒకచేత్తో గట్టిగా పట్టుకొని "పార్థూ...ఎప్పుడు" ప్రశ్న పూర్తిచేయలేకపోయాను. "రెణ్ణెల్లయింది. నిద్రలోనే... హార్ట్ ఆటాక్ అన్నారు" వెక్కుతూనే చెప్పింది.

అవును. అప్పుడెప్పుడో అమల చెప్పిన మాట గుర్తుకొచ్చింది. బిర్లా మందిర్‌లో ఓ కళాకారుడు నిముషాల్లో బియ్యంగింజపై పేరు చెక్కి ఇస్తాడని.. మానస్‌కు చెబితే తెచ్చిపెడతాడేమో. ఏమన్నా అనుకుంటాడా. ఏదో మొహమాటం. దాన్ని కూడా దాటుకొని "అబ్బాయ్! ఓ పని చేసిపెడతావా?" అడిగాను.

"చెప్పండి మామయ్యగారూ. సందేహం ఎందుకు?" అన్నాడు మానస్.

"ఏం లేదు. మా మిత్రుడు పార్థూను రేపు కలుసుకోవాలనుకుంటున్నాను. వాడికోసం ఏదైనా పట్టుకెళదామని. అప్పుడెప్పుడో అమల చెప్పింది బిర్లామందిర్‌లో బియ్యంగింజమీద పేరు చెక్కి ఇస్తారని. పార్థూ అని చెక్కించి తీసుకురావడానికి నీకు వీలవుతుందా?" అడిగాను.

"ఓస్. ఇంతేకదా. ఇంకేమన్నా సంజీవని పర్వతం లాంటిది అడుగుతారేమో అనుకున్నా" జోక్ చేసి, "ఇదెంతపని. తప్పకుండా తెస్తాను. నిశ్చింతగా ఉండండి" అభయమిచ్చాడు.



అన్నట్లుగానే ఆ సాయంత్రమే తెచ్చాడు కూడా. ఓ చిన్ని బాక్స్‌లో భద్రంగా అమర్చిన బియ్యంగింజ. తీసి చూస్తే పార్థూ అన్న అక్షరాలు ఎంతో అందంగా కనిపించాయి.

మర్నాడు ఉదయం అమలతో, పార్థూని చూసివస్తానని చెప్పాను.

"జాగ్రత్త నాన్నా! మరీ ఎండెక్కేదాకా ఉండకండి. లేదంటే సాయంత్రం అక్కడే ఉండి చల్లబడ్డాక రండి" చెప్పింది

నాలో ఎన్నో ఆలోచనలు, వాడిని చూడబోతున్నానన్న ఆనందం, ఆతృత నన్ను నిలవనీయడంలేదు.

పార్థూ ఇల్లు చేరాను. ఎక్కడా సడిలేదు. అంతా నిశ్శబ్దం.

"పార్థూ" గట్టిగా కేకేశాను.

పార్థూ రాలేదు. రెండు నిముషాలకు తలుపు చాటునుంచి ఆమె "లోపలకు రండి" అంది జీరబోయిన గొంతుతో.

పార్థూ భార్య నాకు పరిచయమే. ఇలా లోపలే ఉండి మాట్లాడటం ఎప్పుడూ జరగలేదు. అప్రయత్నంగానే లోపలికి వెళ్ళాను.

"పార్థూ బయటకు వెళ్లాడా అమ్మా" అడిగాను.

జవాబుగా ఆమె వెక్కిళ్ళు, ఏడుపు వినిపించాయి.

అవాక్కయిన నాకు అదే సమయంలో గోడ మీద పార్థూ ఫోటో దండతో కనిపించింది. అంటే..అంటే..నాకు కాళ్లు వణకసాగాయి. నేను సర్‌ప్రైజ్ ఇద్దామనకుంటే, పార్థూ ఇలాటి సర్‌ప్రైజ్ ఇవ్వటం..

గోడను ఒకచేత్తోగట్టిగా పట్టుకొని "పార్థూ... ఎప్పుడు" ప్రశ్న పూర్తిచేయలేకపోయాను.

"రెణ్ణెల్లయింది. నిద్రలోనే... హార్ట్ ఆటాక్ అన్నారు" వెక్కుతూనే చెప్పింది.

నా మనసు గదంతా ఖాళీ అయినట్లయింది. నెమ్మదిగా వెనుతిరిగాను. భౌతికంగా వెలుతురులో ఉన్నా మనసంతా చిమ్మచీకటి. జేబులో పార్థూకోసం తెచ్చిన బహుమతి వెక్కిరించింది.

ఓసారి ట్రిప్‌లో పార్థూ మాటలు గుర్తుకొచ్చాయి. చివరి మజిలీలో ఉన్నవాళ్లం. నేనయితే ఏమాత్రం ముందు తెలిసినా చివరి కోరికగా నిన్ను చూడాలనే అడుగుతాను" అన్నాడు.

తనకెంతో బాధగా అనిపించింది. వినకూడని మాటగా తోచింది. "పార్థూ! అలా అనకు. నీకేమీ కాదు" అన్నాడు రుద్ధమయిన కంఠంతో.

"అరె! భలేవాడివే. అంత ఫీలయితే ఎలాగా. నీకో విషయం చెప్పనా. మా మేనమామ, పోతున్నానంటూ మూడుసార్లు అందర్నీ పిలిపించాడు. కానీ పోనేలేదు. ఆతర్వాత ఆయన పిలిచినా 'మనం పోతామేమో కానీ ఆయనేం పోడు' అంటూ బంధువర్గం జోక్‌చేయసాగారు" అంటూ నవ్వించాడు.

ఆ టాపిక్ అక్కడ ఆగింది కానీ నిజమే కదా, ఏదో ఒకరోజు ఎవరయినా వీడ్కోలు తీసుకోక తప్పదు అని అనుకోలేదు తను. మాయంటే అదేనేమో.

"పార్థూ! నీకే తెలియకుండా, నీ చివరి కోరిక తీరకుండా వెళ్లిపోయావా. నేనసలు ఇప్పుడు రాకపోయినా, ఈ నిజం తెలియకపోయినా బాగుండేది. ఉన్నాడన్న ఊహల్లో హాయిగా ఉండేవాణ్ణి.

పార్థూ లేడన్న నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నాను. ఎలా ఇల్లు చేరానో నాకే తెలీదు.

"ఏమయింది నాన్నా! అంత డీలా పడిపోయారు. వడదెబ్బ తగులుతుంది, జాగ్రత్తని చెప్పానా" ఆదుర్దాగా అంటోంది అమల.

"అమలకేం తెలుసు. నాకు తగిలిన దెబ్బ, వడదెబ్బ కంటే ఎంత పెద్దదో.

అమల గుచ్చి గుచ్చి అడిగేసరికి చెప్పక తప్పింది కాదు. "అరె! అంకుల్ పోయారా" అంటూ విచారపడింది. ఆ తర్వాత నాకు ధైర్యం చెప్పింది.సాయంత్రం మానస్ వచ్చి కూడా ఎన్నో అనునయ వాక్యాలు చెప్పాడు. అన్నిటికీ 'ఊఁ' కొడుతున్నాను. ఏం తిన్నానో తెలీదు.

రాత్రయింది. నిద్రరాదు. కంటినిండా పార్థూ రూపమే. గుండెల్లో సన్నగా బాధ. చొక్కా జేబులో ఉన్న బహుమతి బాక్స్‌ను మెల్లగా తీసి గుండెల మీద పెట్టుకున్నాను. ఎన్నడూ ఎరగని బలహీనత. బాక్స్‌మీదే చేయివేసి గట్టిగా పట్టుకున్నాను. అంతా మసక.. మసకగా.. నొప్పి.. అబ్బా! నేను.. పార్థూ దగ్గరికేనేమో.. ఏదో లింక్ తెగుతున్నట్లుగా.. కనురెప్పలు బరువుగా వాలు...

●